# ఆకర్షించిన అందం వీడిన బంధం

♦ రచన: శ్రీ విశ్వశ్రీ ♦

ఎవరో సన్నగా ఏడుస్తున్నట్లయి ఉలిక్కిపడి లేచింది సునీత. కళ్లు నులుముకుని గదిలో చుట్టూ చూసింది. ఎవరూ కన్పించలేదు. డ్రాయర్‌పై అలారం 1 గంట చూపిస్తుంది. సన్నగా బెడ్ లైట్ కాంతిని వెదజల్లుతుంది. లేచి నిలుచుకుని మరొకసారి చెవులు కిక్కించుకుంది. ప్రక్క గదిలోనుండి వినిపిస్తుంది. అది భర్త రాజాగొంతు. అతని అకారణ దుఃఖానికి కారణం వూహించ లేక పోయింది. మనసు పరిపరి విధాలయిపోయింది. అడుగులో అడుగువేసుకుంటూ మెల్లగా డ్రాయింగ్ రూం ద్వారం వద్దకు వెళ్ళి లోపల చూసింది. లోపల కనుపించిన దృశ్యానికి నిశ్చేష్టిత అయింది:

కుర్చీలో కూర్చున్నాడు రాజా, తల చిందర వందరగా చెరిగిపోయింది. కళ్ళు ఎర్రగా వున్నాయి. వాటి నుండి కన్నీరు బుగ్గలమీదుగా రెండు నదులుపారినంత వుదృతంగా వస్తుంది, పెదాలు అదురుతున్నాయి. మనిషి కొద్దిగా వణుకుతున్నాడు. చూపులు చేతిలోవున్న ఫొటో మీద వున్నాయి. ఫొటోమాత్రం సరిగా కనుపించటం లేదు.

మెల్లగా రాజాని చేరింది. ఏమండీ! అంది. తలెత్తి చూశాడు. సునీత. నీవా! అంటూ చేతులతో చుట్టేశాడు రజా. అతని కళ్లు కన్నీటికుండలే అయాయి. ఛ! ఛ! మీరు మగవారు యిలా దుఃఖించవచ్చా? యిలా చూడండి. మీ మనసులో బాధ నాతో చెప్పండి.

వినోదాన్ని నలుగురికీ పంచు! విషాదాన్ని నీలో దాచుకో! అన్నాడొక మహానుభావుడు,

అవి అక్షర సత్యాలు! కాదనను, నేను మీ అర్థాంగిని. బాధలు, గాథలు పంచుకోవటంగా బరువూ, బాధ్యత కాదంటారా? మీ అర్ధాంగికి కూడా విలువ యింతేనా?

లేదు నీతా! లేదు! నే నీబాధ భరించలేను. ఎన్నాళ్ళిలా నాలో నేను కుమిలిపోవటం. చెప్పాలి. తప్పక చెప్పి నీ పరిష్కారమార్గం వినాలి. అప్పుడు నామనస్సు తేలిక అవుతుంది. అంతవరకూ నాకు విముక్తిలేదు. అంటూ చూడు నీతా! ఈ ఫొటో చూడు, నన్ను రోజూ కలవరపరచేది, క్షోభకి గురిచేది ఆ ఫొటోయే, అంటూ ఫొటో చూపించాడు. అది ఒక అందమైన అమ్మాయిది. ఒకసారి చూసిన వాళ్ళం చూపులు త్రిప్పుకోలేని అందం ఆమెది. చిరునవ్వులు చిందిస్తోంది. నాలోచనగా చూస్తూ, ఎవరీమె? అంది.

కల్యాణి. అందానికి రాణి. చాలా బీదపిల్ల, ఆమెకి నాకు విచిత్రంగా పరిచయమయింది. ఒకరోజు ఆఫీసు నుండి కార్లో వస్తున్నాను. కల్యాణి ఒక బంగారం కొట్లోకి వెళుతుంది. నా కళ్లు చెదిరాయి ఆమె అందానికి దృష్టి తిప్పుకోలేక పోయాను. కా రాపి దిగాను ఆమెను గురించి ఆ షాపులోకి వెళ్ళాను. చేతినున్న వుంగరం అమ్ముతుంది. కొట్టు యజమాని మరీ అన్యాయంగా అడుగుతున్నాడు. నేను కిమ్మత్తు కట్టించి సొమ్మిచ్చి ఆ వుంగరం తీసుకున్నాను. కొట్లోంచి రాగానే ఆమెని అనుసరించాను. మిస్! వస్తువు అమ్మటం చాల సులువు! కాని కొనటమే కష్టం! అన్నాను.

మనుష్యుల అవసరాలకు వుపయోగించని వస్తువులెందుకు? అంది.

నీలో యింత విరక్తికి కారణం?

నా అనేవారెవరూ లేరు ఒక్క తల్లి తప్ప. ఆమె జబ్బుస్థితిలో వుంది. మా పేదరికమే మాపాలిట శత్రువు. మందులకు, దూకులకు ఈ వస్తువులు హారతి కర్పూరంలాహరించుకు పోతున్నాయి. అంది.

హుఁ! వయస్సు తక్కువ, దాన్నిమించిన బాధ్యతలు ఎక్కువ, సానుభూతి చూపుతూ ఆమె వుంగరాన్ని యిచ్చేశాను.

ఆశ్చర్యపోయింది. తీసుకోవటానికి నిరాకరించింది. బలవంత పరిచాను. స్నేహితుడిగా యిస్తున్నానని చెప్పాను. తీసుకుంది. ఆనాటినుండీ స్నేహితుల మయాం కల్యాణి తల్లి జబ్బుకి డబ్బు ఖర్చుపెట్టి నయంచేయించాము. వారి పాలిటి దేవుడి నయ్యాను. వివాహితుణ్ణని కల్యాణికి తెల్సు, కాని ఆమె నన్ను ప్రేమించింది. ఆ విషయం ఒక రోజు ఆమె డైరీలో చూశాను. నాకు తెలియకుండా నేనామెవైపే ఆకర్షించబడ్డాను. మనస్సు స్వాధీనం తప్పుతోంది. ఆఖరికి ఆమెని చూడకపోతేవుండలేనంత స్థితికి దిగజారాను, ఆమెకు ఆఫీసులో వుద్యోగం

యిచ్చాను. నా కళ్లెదుటే వుంటుంది. అగ్ని సాక్షిగా వివాహ మాడిన భార్య యిటువైపు మనః పూర్వకంగా ప్రేమించిన కల్యాణి మరొకవైపు, ఏది నా కర్తవ్యం, ఎవరికీ అన్యాయం చేయలేను. ఈ సమస్య తెగక, నీతో చెప్పలేక నాలో నేను ఈబాధ భరించలేక బాధపడుతున్నాను. సీతా! బరువుగా పలికాడు రాజా.

పిచ్చిరాజా! 'ఈ మాత్రానికే మనస్సు పాడుచేసుకోవాలా? దీనికి పరిష్కారం నేను చూపిస్తాను. బాధపడకండి అంది సునీత.

నీకా అంటూ ఆమె వక్షంపై తల ఆన్చాడు రాజా. వుంగరాల జుత్తులోకి వ్రేళ్లు జొనిపి, నిమురుతూ తలని హృదయానికి గట్టిగా హత్తుకుంది సునీత.

తేలిగ్గా, హాయిగా నిద్రపోసాగాడు రాజా. సునీత హృదయంలో తనివి లేవని తృప్తి యేదో కనుపించ పోసాగింది. మొహంలో ఏదో నిశ్చయం తొణికిసలాడింది.

చెప్పిందంతా ఆలకించి ఏమైనా, నువ్విలా చేయటం బాగులేదు. ఆ పాత్ర దానం పనికిరాదు. అంది. తల్లి.

ఈ పరిస్థితుల్లో యిలా చేయక తప్పదమ్మా! ఏమిటమ్మా పరిస్థితులు వీటిని మనమే కలిగించుకున్నాం. పండంటి కాపురాన్ని కాలదన్ని, నీభర్తని మరొకరికి దానం చెయ్యటం, మూడు పూవులు ఆరుకాయలుగా సాగుతున్న, సంసారాన్ని మరెవరికి కోసమో స్మశానంగా మార్చి, ఏకాకిగా జీవించబోయే నిన్ను చూసి నేనెలా సహించగలను. ఈ బాధయెలాభరించగలను నామాట విను. నీ నిశ్చయాన్ని మార్చుకో.

ఎప్పటికీ మారదు. నాభర్త శ్రేయస్సుకోరే యిలా చేస్తున్నాను. ఏ భార్య అయినా తనభర్త సుఖసంతోషాలతో వుండాలనే కోరుకుంటుంది. కానీ దుఃఖమయం కావాలని కోరుకోదు. క్షణక్షణం కల్యాణిని మనస్సులో తలుచుకుంటూ దుఃఖించే ఆయన్ని చూడలేను. కాపురం చేయలేను. ఆయన దేవుడు. ఆ దేవుడు మానసికా వేదనకి గురవటం యిష్టంలేదు. నిష్కల్మషి. కాబట్టే హృదయంలోని ఆవేదన నాకు తెల్పాను. మరొకరయితే భార్య వుండగానే, ఆమెకి తెలియకుండా మరొకరి వెంటవెళ్లి గ్రంధాలు నడిపేవాళ్లను చూస్తున్నాం. కానీ ఏం చెయ్యగలుగుతున్నాం. ఏం చేయలేక పోతున్నాం. వానికంటే యిదే ఎన్నోరెట్లు నయం.

తనిల్లిని కాబట్టి నా బాధ తెల్పాను. అటుపైని నీ యిష్టం. నీ ఖర్మ. మధ్యాహ్నం మెయిలేదే నా ప్రయాణం అంది రత్నం.


తల్లికి కోపంవచ్చిందని గ్రహించింది.

◆ ◆ ◆ ◆

దీనిపై సంతకంచేయండి. అంది సునీత.



పి. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారి “లక్ష్మీకటాక్షం”లో ఒక దృశ్యం.



అన్నపూర్ణావారి

"జైజవాన్" చిత్రంలో

మంజుల, సూర్యకాంతం.

ఆ కాగితాన్ని అందుకుని చదివి సీతా! అన్నాడు బాధగా.

తప్పదు. ఈ పరిష్కారం సరైనది. బాధపడకండి. మీరు బాధపడటం చూడలేను.

చూడలేనని యింత త్యాగంచేస్తున్నావా? పెద్ద పెద్ద మాటలతో నేను హృదయపూర్వకంగా చేసే ఈకార్యానికి రంగులు పూయకండి. మీ క్షేమం, సుఖ సంతోషాలే నాక్కావల్సినవి. నే నెక్కడున్నా మీదాన్ని, మీ హృదయాగ్ని స్థానం నాకు తెల్సు. అందుకే మీ రంటే నేను గర్విస్తున్నాను.

సీతా! నేను పాపాత్ముడ్ని! నిన్ను వేరుచేసుకుంటున్నాను. నీ హృదయంలో కార్చిచ్చు రగిల్చాను.

పిచ్చిరాజా! ఈమంచి పనికి హృదయవిశాలతకి నేనెంతో గర్విస్తున్నాను. ఒక నిర్మల పేదమ్మాయికి ఒక స్థానం కల్పించి ఎటూగాకుండా కూలిపోయే కుటుంబాన్ని నిలబెట్టున్నారు. మీ భార్యగా నాకు కావలసింది మీ గౌరవం, మంచి, అంతే.

కోర్టులో విడాకులకు పప్పుకున్నారు. ఆరోజే రాజా, కల్యాణి భార్యాభర్తలయారు. శాంతి ఆశ్రమానికి బయల్దేరింది సునీత.

అక్కా! అంటూ కౌగిలించుకుని భోరున ఏడ్చేసింది కల్యాణి.

పిచ్చితల్లీ! ఎందుకమ్మా ఏడుస్తావ్! తప్పుకదూ! నువ్వెప్పుడు కావాలనుకున్నా నీముందువచ్చి వాల్తాను, మీ శ్రేయస్సు కోరే దూరంగా వెళ్తున్నాను. ఆయన్ని జాగ్రత్తగా చూసుకో, సంతోషింపవలిసిన సమయం, విచారించకు, రైలుకూసింది. బయల్దేరింది. బరువుగా కదిలింది. టాటా చెప్తున్న ఆమె చెయ్యి దూరమయింది.

బరువెక్కిన హృదయాలతో వెనుదిరిగా రిద్దరూ.

---

పనికి పనే పరమావధి;
ఫలితం మాట తరువాత.

మనిషి దైవ సృష్టి,
శత్రు మిత్రులు మనుషసృష్టి.

సాధారణంగా అధికారం
అంద వికారంతో చెలిమిచేస్తుంది.

నాది ప్రజల ఉద్యమము. దానిని
యెవరిని సంతోష పెట్టడానికి వదులుకోను.

ఉపాధ్యాయులు అదర్శ ప్రాయులుగా
వుండాలి మహోన్నత దేలమ, వ్యక్తిత్వము,
గుణసంపద అవసరము.

ఉన్నతమైన వ్యక్తిత్వము, గుణసంపద,
లోకజ్ఞానము, పాండిత్యముగల వ్యక్తులతో
విద్యార్థులకు పరిచయము వుండాలంటాను.
అట్టిసాహసము వారినెంతో ముందుకు
తెస్తుంది